TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Mobile: 9030626288
E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

**22.02.2014**

**హైద్రాబాద్**

# టిఆర్‌సి చర్చ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో **22.02.2014,** శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్ లోని చంద్రం భవన్‌లో ఈ వారం **"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు 2014 పై సవరణలు, పర్యవసానాలు"** అనే అంశంపై 110వ చర్చా కార్యక్రమం జరిగింది.

ఈ చర్చా కార్యక్రమంలో శ్రీ ఎ.నర్సింహారెడ్డి, టిపిఎఫ్, సభకు అధ్యక్షత వహించగా, శ్రీ ఎన్ వేణుగోపాల్, ఎడిటర్, వీక్షణం, శ్రీ తడకమళ్ళ వివేక్, తెలంగాణ హిస్టరీ సొసైటీ, శ్రీ శ్రీధర్ రావ్ దేశ్‌పాండే, వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ విద్యావంతులవేదిక, శ్రీ కొణతం దిలీప్, మిషన్ తెలంగాణ వెబ్‌సైట్, శ్రీమతి దేవేంద్ర, టిపిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, శ్రీ సతీష్ కుమార్, టిఎస్ఎ జనరల్ సెక్రటరీ..... వక్తలుగా పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు-2014....ఈనెల 18న లోక్‌సభలో, 20న రాజ్యసభలో ఆమోదం పొందిన సందర్భంలో ఈ బిల్లులో వచ్చిన సవరణలు తెలంగాణ పాలిట సవరణలు తెలంగాణ పాలిట శాపంగా మారాయి. మొదట పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం, అంతేకాక ముంపు ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించడం ద్వారా ఆదివాసుల జీవితాలను కాలరాయడమే. అంతేకాక ఉన్నత విద్యారంగంలో ఇప్పటికీ తెలంగాణకు చాలా అన్యాయం జరిగింది. మళ్ళీ ఇప్పుడు 10 సం॥లు కామన్ ఎంట్రన్స్ ద్వారా మళ్ళీ వాళ్ళకు అవకాశం ఇవ్వడం మరో 10 సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు విద్యను దూరం చేయడమే. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేవడానికి ప్రధాన నినాదం నీళ్ళు, నిధులు, నియామకాలు. కానీ ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ఇవేవీ దక్కలేదు. రేపు ఈ అన్యాయాలను ప్రశ్నించే హక్కు లేకుండా న్యాయ వ్యవస్థ ఉమ్మడిగా ఉంచడం ఇంకా దుర్మార్గం. ఇప్పటివరకూ తెలంగాణ సమాజం ఎందుకు పోరాడారో, ఏ తెలంగాణకోసం విద్యార్థులు, యువకులు ప్రాణాలు బలితీసుకున్నారో ఆ తెలంగాణ కాకుండా ప్రతి సవరణ ఆంధ్ర దోపిడీకి చట్టపరం చేస్తూ చేసిన సవరణలు వ్యతిరేకించాలి. ఈ సందర్భంలో ఆంక్షలు లేని తెలంగాణ సాధన కోసం ఉద్యమం చెయ్యాలి ఆని వక్తలు పేర్కొన్నారు. ఈ బిల్లు ఏర్పాటు వెనుక అన్ని రాజకీయ పార్టీల చేతులు ఉన్నాయి. జగన్, కిరణ్, చంద్రబాబు లాంటి అందరూ వారితోపాటు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేసింది. తెలంగాణ ప్రజలపాలిట శాపంగా మార్చింది. ఇది క్షమించరాని నేరం. ప్రజాస్వామ్య స్ఫూర్తికే వ్యతిరేకం. చాలా నాటకీయ పరిణామాలమధ్య ఏర్పాటయిన తెలంగాణ రాష్ట్రం కనీసం నిజాం ఆస్థుల ద్వారా ఏర్పాటైన ఎపి భవన్ కూడా సాధించలేకపోయింది. ఏం మాట్లాడితే ఏమవుతుందోనని తెలంగాణ నాయకత్వం ఈ అన్యాయాలను ప్రశ్నించలేదు. తెలంగాణ సహనాన్ని పరీక్షిస్తూ అనేక సవరణలు చేస్తూ ఇప్పటికే దగాపడ్డ తెలంగాణను మరింత దగాచేశాయి. ఆంధ్రకు నిధులు కేటాయించి వారి పక్షపాత బుద్ధిని చూపించారు అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నలమాస కృష్ణ, ఎమ్. వేదకుమార్, డి.పి.రెడ్డి, కొమ్మిడి నర్సింహారెడ్డి, చందారాములు, ప్రొ॥శ్రీధరస్వామి, కొండలరావు, ఎస్.జీవన్‌కుమార్, శ్యాంప్రశాద్‌రెడ్డి.....మొ॥ వారు పాల్గొన్నారు.

**బోనకుర్తి సోమేశ్వర్**

**కో-ఆర్డినేటర్, టిఆర్‌సి**